# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


**పంచాంగం - 14 నవంబర్ 2025 - శుక్రవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
కార్తీక మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:24
సూర్యాస్తమయం - సా. 5:36
తిథి - దశమి రా. 12:52ం వరకు
తరువాత ఏకాదశి
సంస్కృత వారం - భృగు వాసరః
నక్షత్రం - పూర్వ ఫల్గుని(పుబ్బ) రా. 9:19 వరకు
తరువాత ఉత్తర ఫల్గుని(ఉత్తర)
యోగం - వైధృతి ఉ. 6:15ం వరకు
కరణం - వనిజ మ. 12:10 వరకు, వనిజ మ. 12:10 వరకు
వర్జ్యం - తె. 5:12 నుండి ఉ. 6:57 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:38 నుండి ఉ. 9:23 వరకు, మ. 12:22 నుండి మ. 1:07 వరకు
రాహుకాలం - ఉ. 10:36 నుండి మ. 12:00 వరకు
యమగండం - మ. 2:48 నుండి సా. 4:12 వరకు
గుళికాకాలం - ఉ. 7:48 నుండి ఉ. 9:12 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:48 నుండి తె. 5:36 వరకు
అమృత ఘడియలు - మ. 2:28 నుండి సా. 4:11 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:38 నుండి మ. 12:22 వరకు


సంపుటి: 3 సంచిక: 52 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, నవంబర్ 14 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

**- విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్13:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదు వుతున్న విద్యార్థులందరికీ మిగతా2లో...

### పెట్టుబడులకు గమ్యస్థానంగా

# హైదరాబాద్

**● ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ ● వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ ● ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం ● హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు ● ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**




**న్యూఢిల్లీ, నవంబర్ 13:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదా రులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందు కు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మిగతా2లో...



## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

**అటవీ అధికారులకు డిప్యూటి సిఎం సూచన**

**అమరావతి, నవంబర్ 13:** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత మిగతా2లో...

### బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు

## రంగం సిద్ధం

**ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం**

**పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే**



**న్యూఢిల్లీ,నవంబర్ 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పక్రియకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఈ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు జరుపుతారు. అనంతరం అంటే.. 8.30 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభ మవుతుంది. అందుకోసం మిగతా2లో...

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం



**న్యూఢిల్లీ,నవంబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్దారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయి తే అంతకు ముందే మిగతా2లో...

### విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు

## శంకుస్థాపన

**వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని వెల్లడి**




**విశాఖపట్నం,నవంబర్ 13:** విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి మిగతా2లో...

### జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు

## ఏర్పాట్లు పూర్తి

**కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు**

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం**

**42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి**




**హైదరాబాద్, నవంబర్ 13:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధిం చిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థు లు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయిం చాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామ న్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి


- కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం



**హైదరాబాద్,నవంబర్13:** ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు మిగతా2లో...

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

**సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి కేంద్రానికి మరోమారు లేఖ రాసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, నవంబర్ 13:** సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన మిగతా2లో...




## ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

- 32 కార్లతో వరుస పేలుళ్ల కోసం రెడీ అయిన ముష్కరులు
- డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలన్న భారీ స్కెచ్
- దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్ర కోణాలు

TO-DAY TELANGANA Telugu News Paper

టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా–భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో గురువారం ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగా నూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# బీహార్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

243 రిటర్నింగ్ అధికారులు, 243 పరిశీలకుల ఈ ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో– అబ్జర్వర్లతో సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందుకోసం ఎన్నికల సంఘం 4,372 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికిపైగా ఏజెంట్స్ సైతం ఈ లెక్కింపు పక్రియను పర్యవేక్షిస్తారు. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. నవంబర్ 6వ తేదీన 121 స్థానాలకు, నవంబర్ 11వ తేదీన 122 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రెండు విడతల్లో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. దీంతో 67.13 శాతం పోలింగ్ నమోదయింది. 1951 తర్వాత.. ఆ రాష్ట్రంలో ఇంత భారీగా పోలింగ్ నమోదకావడం ఇదే తొలిసారి. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందంటూ ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనే దానిపై శుక్రవారం సాయంత్రానికి స్పష్టత రానుంది. మరో వైపు ఈ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా ఇదేరోజు ప్రకటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సైతం ఉంది.ఈ అసెంబ్లీ స్థానానికిమంగళవారంఅంటే.. 11వ తేదీన ఉప ఎన్నికను నిర్వహించారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

(మొదటి పేజీ తరువాయి)

కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించి ందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వట్మల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయ డానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరం లో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ –డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# పూణె–బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొన్న కంటెయినర్

## దాదాపు 9మంది మృతి చెందినట్లు సమాచారం

**ముంబై,నవంబర్ 13:**మహారాష్ట్రలో పుణెలి – బెంగళూరు జాతీయ రహదారిలోని నవలే వంతెనపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్.. ఎదురుగా వస్తున్న వాహనాలను వేగంగా ఢీ కొట్టంది. ఆ వెంటనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్లున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు. అందువల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు.. రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

# పెరుగుతున్న చలి తీవ్రత

## సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు

## అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్ 13:** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు



రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10–12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతా మని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావి తం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

# ఎర్రకోట ఘటన వెనక నిప్పులాంటి నిజాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 13:**దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పేలుడు కేవలం ఒక చిన్న సంఘటన కాదని, దీని వెనుక దేశ వ్యాప్తంగా భారీ ఉగ్ర దాడులకు ప్రణాళిక వేసినట్లు భద్రతా ఏజెన్సీలు గుర్తించాయి. ఈ కుట్రలో వైట్‌కాలర్ ఉగ్రవాదులు పాల్గొన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. భారీ ఉగ్రదాడి చేసేందుకు.. పేలుడు పదార్థాలు నింపిన 32 కార్లను సిద్ధం చేసేందుకు అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 6న దాడులకు పాల్పడాలని ఉగ్రవాదులు భావించారని విచారణలు తేలింది. అందుకోసమే ఈ 32 కార్లను కూడా సిద్ధం చేసుకున్నారని దర్యాప్తులో తేలింది. ఈ 32 కార్లతో ఢిల్లీతో సహా దేశంలోని పలు నగరాల్లో ఏకకాలంలో దాడుల కోసం ఉపయోగించాలని అనుమానిత ఉగ్రవాదులు భావించినట్లు అధికారులు గుర్తించారు. నిందితులు దాడుల కోసం ఐ20, ఎకోస్పోర్ట్ వంటి కార్లను ఎంపిక చేసుకుని.. వాటిని పేలుడు పదార్థాలను నింపేందుకు వీలుగా మాడిఫై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీరియల్ పేలుళ్లకు పాల్పడాలన్నదే వారి ప్రధాన ఉద్దేశమని భద్రతా ఏజెన్సీల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటి వరకు నాలుగు కార్లను గుర్తించారు. ఇవన్నీ పాత కార్లుగా తేలాయి. దాడుల కోసం పాత కార్లను ఉగ్రవాదులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే బ్రెజ్జా, స్విఫ్ట్, ఎకోస్పోర్ట్ వంటి కార్లను పోలీసులు గుర్తించారు. బ్రెజ్జా కారు హర్యానాలోని ఫరీదాబాద్( ఈజీసతిటజీశిజీట)లోని అల్–ఫలాహ్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ క్యాంపస్‌లో కనుగొనబడింది. అలానే ఎకోస్పోర్ట్ కారు బుధవారం రాత్రి హర్యానాలోని ఫరీదాబాద్‌లో కనుగొనబడింది.

# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది. విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ యూనిట్‌పై రెండుదశల్లో రూ.207.5 కోట్లు పెట్టుబడి పెట్టి.. 2,500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు హరి బైర్రెడ్డి వెల్లడించారు. అడ్వాన్స్ ప్రొడక్ట్ డెవలప్‌మె, ఏఐ రీసెర్చ్, కస్టమర్ డెలివరీ ఎక్సలెన్స్‌పై ఫినోమ్ దృష్టి సారించనుంది. 3 దశల్లో రూ.119.18 కోట్లు పెట్టుబడి పెట్టి, 2వేలమందికి ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా...

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు.

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు.

# ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు

## సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)** సూర్యాపేట జిల్లా కేంద్రం.... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దు అని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో కళాబృందం చేత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రోజురోజుకు పట్టణంలో పెరుగుతున్న రద్దీకనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నామని ప్రమాదాలు సంభవించకుండా ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి వాహనదారుడు




బాధ్యతగా వ్యవహరించాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తగా ఉండాలని కోరారు.



ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను రవాణా చేయవద్దని ప్రమాదాల బారిన పడవద్దు అని కోరారు.

# సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి నరసింహ ఐపిఎస్

**జాతీయ రహదారుల వెంట అక్రమాలను, ప్రమాదాలను నివారించాలి.**
**అక్రమ రవాణా నిరోధానికి ప్రణాళిక ప్రకారం పని చేయాలి.**
**కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట రూరల్)**జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు ఈరోజు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులను, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, ఫిర్యాదుల నిర్వహణ, రిసెప్షన్ మేనేజ్మెంట్ మొదలగు అంశాలను పరిశీలించారు, పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులతో మాట్లాడి ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించాలని ఎస్సైని ఆదేశించారు. జాతీయ రహదారి వెంట పటిష్టమైన నిగా ఉంచి భద్రత పర్యవేక్షణ చేయాలని అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా రోడ్డు ప్రమాదాలను పటిష్టంగా నిర్మూలించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని,






వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. సంఘటనలపై, పిర్యాదులపై త్వరగా కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగంగా చేయాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు అమలైయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలని అన్నారు, ప్రతి ఫిర్యాదు పై రసీదు ఇచ్చి పారదర్శకంగా విధులు నిర్వర్తించాలన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తేవాలని, జట్టుగా పనిచేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాలను కట్టుదిట్టంగా నివారించాలని ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బైండోవర్ చేయడం, వాహనాలను సీజ్ చేయడం లాంటి చర్యలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులోకి ఉండే విధంగా విజువల్ పోలీసింగ్ నిర్వర్తించాలి, డయల్ 100 ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాత్రిళ్ళు పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలని, జాతీయ రహదారి వెంట నిఘా ఉంచాలని సూచించారు. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోరారు.ఎస్పీ గారి వెంట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, బాలు నాయక్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

**పోలీసు భరోసా సెంటర్, షీ టీమ్స్ కార్యాలయాన్ని,**

# పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసంహ ఐపిఎస్

**- వేధింపులకు గురైన బాలలకు, మహిళలకు నైతిక ధైర్యం కల్పించడం, వేదింపులు నివారించడం పోలీస్ భరోసా సెంటర్ లక్ష్యం.**
**- వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తే వేధింపులు అరికట్టవచ్చు.**
**- వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.**
K.**నరసింహ** IPS **గారు, ఎస్పీ సూర్యాపేట జిల్లా**

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యపేట)**
వేదింపులకు, దాడులకు గురవుతున్న బాలలకు, మహిళలకు నైతికపరమైన, సామాజిక పరమైన భద్రత, బరోసా, ధైర్యం కల్పించడమే జిల్లా షీ టీమ్స్, పోలీస్ భరోసా సెంటర్స్ లక్ష్యమని ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపినారు, జిల్లా కేంద్రం లో జాతీయ రహదారి వెంట గల పోలీస్ మహిళా భరోసా సెంటర్, జిల్లా షీ టీమ్స్ కార్యాలయాలను సందర్శించి రికార్డ్స్ ను పరిశీలించారు. మహిళా, పిల్లల రక్షణ చట్టాలు, శిక్షల అమలు గురించి ప్రజలకు వివరించాలని భరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బందిని ఎస్పీ గారు ఈ సందర్భంగా ఆదేశించారు. మహిళల, పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ ను పరిశీలించి సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట



న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. వేదింపులపై ధైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అని ఎస్పీ గారు హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయి అన్నారు. సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఫాస్ట్ ట్రాక్ లో మాదిరిగా నేరాల్లో త్వరగా శిక్షలు అమలైయ్యేలా పోలీసు శాఖ పని చేస్తున్నది అన్నారు.దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి, ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలి, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. రద్ధి ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి, విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు. భరోసా సెంటర్ మహిళా ఏఎస్ఐ సైదావి, బారోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితాలు గెలుపును శాసించేవి ఈ ప్రాంతాలే

**జూబ్లీహిల్స్:** అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ మొత్తంగా 48.49 శాతం నమోదు చేసుకుంది. ఈ తక్కువ పోలింగ్ శాతం ఏ పార్టీకి లాభిస్తుందనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. నియోజకవర్గంలో అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలే గెలుపు గుర్రాన్ని నిర్ణయించబోతున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.గెలుపు కీలకం ఈ ప్రాంతాలే.పోలింగ్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. మొత్తం 407 కేంద్రాలలో 34 కేంద్రాల్లో 60 శాతానికిపైగా.. 192 కేంద్రాల్లో 50 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రాల్లోనే అధిక ఓటర్లు ఉండటం వల్ల, ఇక్కడ ఎక్కువ ఓట్లు సాధించిన పార్టీనే విజయాన్ని సొంతం చేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గణాంకాల ప్రకారం.. అత్యధిక పోలింగ్ నమోదైన ప్రాంతాలు ఇలా ఉన్నాయి.రహ్మత్‌నగర్ డివిజన్ లో .. ఇక్కడి 73 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది. ఈ డివిజన్‌లోని 15 కేంద్రాల్లో 60 శాతానికి పైగా పోలింగ్ నమోదు కావడం కీలకం. బోరబండ డివిజన్ లో.. 47 కేంద్రాలు 50 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదు చేశాయి, 13 కేంద్రాల్లో 60 శాతం దాటింది. ఎర్రగడ్డలో 30 కేంద్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ.. 3 కేంద్రాల్లో 60 శాతం కంటే ఎక్కువ పోలింగ్ నమోదైంది.దీనికి




విరుద్ధంగా.. వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్లలోని కాలనీ ప్రాంతాలు, ముఖ్యంగా ధనిక వర్గాలు నివసించే ప్రాంతాలు అత్యల్పంగా ఓటు వేశాయి. ఉదాహరణకు.. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటేసిన 217వ కేంద్రంలో అత్యల్పంగా 28.61 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. ఇక్కడ పోలీసులు, అద్దెకు ఉండే ఓటర్లు నివాసాలు మారడం వల్ల ఓటింగ్ తగ్గింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓటేసిన 290వ కేంద్రంలో 32.82 శాతం, భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డి ఓటేసిన 301వ కేంద్రంలో 41.86 శాతం పోలింగ్ నమోదైంది. అత్యధికంగా బోరబండ రాజ్‌నగర్లోని 334వ కేంద్రంలో 72.78 శాతం పోలింగ్ నమోదైంది. ఎగ్జిట్ పోల్స్‌తో సంబంధం లేకుండా, ఈ గణాంకాల ఆధారంగానే అభ్యర్థులు గెలుపుపై లెక్కలు వేసుకుంటున్నారు.ఓట్ల లెక్కింపు (శుక్రవారం, నవంబర్ 14) ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో కౌంటింగ్ జరుగుతుంది. మొదట ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లను లెక్కించడం ప్రారంభిస్తారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపునకు, బరిలో ఉన్న 58 మంది అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తం లెక్కింపు 10 రౌండ్లలో పూర్తి కానుంది. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌తో పాటు మీడియా కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రదర్శిస్తారు. లెక్కింపు కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 250 మంది పోలీసులు, 15 ప్లాటూన్ల సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కౌంటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారి కీలక ప్రకటన



**హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎవరు గెలవబోతున్నారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఎన్నికల కౌంటింగ్‌పై జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ కీలక విషయాలు వెల్లడించారు. నవంబర్ 14వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ చేస్తామన్నారు. స్పెషల్ పర్మిషన్‌తో ఈ సారి 42 టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను అబ్జర్వ్ చేయడానికి స్పెషల్ అధికారిని కూడా ఏర్పాటు చేశామన్నారు.కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. కౌంటింగ్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని.. స్క్రీన్ ద్వారా, యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు.ఈ క్రమంలోనే జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సచివాలయంలో భారీ ప్రక్షాళన ఒకేసారి 134 మంది ఉద్యోగుల బదిలీ



**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో ఒకేసారి ఏకంగా 134 మంది ఉద్యోగులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా కింది స్థాయిలోని అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు. అయితే ఒకేసారి ఇంత మందిని బదిలీ చేయడం కాస్త ఆసక్తికరంగా మారింది. క్రితం సంవత్సరమే ప్రభుత్వం.. ఉన్నతాధికారులను బదిలీ చేసింది. అప్పుడు వీరిని పక్కకు పెట్టింది. ఇప్పుడు ఒకేసారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం విశేషం.అయితే ప్రభుత్వం ఒకేసారి వీరందరిని బదిలీ చేయడం వెనక బలమైన కారణమే ఉంది. వీరంతా నిబంధనలకు వ్యతిరేకంగా ఒకే శాఖలో ఏళ్ల తరబడి కొనసాగుతున్నారు. దీనిపై ఎప్పటి నుంచో విమర్శలు వస్తున్నాయి. వీరిని బదిలీ చేయాలని కోరినా ప్రభుత్వం అప్పుడు స్పందించలేదు. కానీ తాజాగా ఒకేసారి 134 ఏఎస్ఒలను బదిలీ చేసింది. వీరిలో కొందరు సుమారు 12 సంవత్సరాలుగా ఒకే శాఖలో కొనసాగుతున్నారు. అలాంటి వారందరిని ప్రస్తుతం ఇతర శాఖలకు బదిలీ చేస్తూ.. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.వీరి బదిలీకి సంబంధించి.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 134 మంది ఏఎస్ఓలను సచివాలయంలోని ఒక శాఖ నుంచి మరోక డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ), బీసీ సంక్షేమం, పౌర సరఫరాలు, వ్యవసాయం, పశు సంవర్ధక, అడవులు, హెూం, సాగునీటి పారుదల, పరిశ్రమలు, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, ఉన్నత విద్య, పురపాలక, మైనారిటీల సంక్షేమం, రెవెన్యూ, ప్రణాళిక, పంచాయతీరాజ్, గిరిజన, ఎస్సీ అభివృద్ధి, రవాణా, యువజన సర్వీసుల శాఖ, మహిళా సంక్షేమం శాఖల నుంచి ఈ 134 మంది ఏఎస్ఓలను బదిలీ చేశారు. ఇలా బదిలీ అయిన వారిలో ఎక్కువ మంది సాధారణ పరిపాలన శాఖ నుంచే ఉన్నారు.ఒక్క డిపార్ట్‌మెంట్ నుంచి ఏకంగా 28 మంది ఏఎస్ఓలను ప్రభుత్వం బదిలీ చేసింది.

# సొంత నిధులతో



**చౌటుప్పల్, :** చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు, భక్తుల సౌకర్యార్థం చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో వేయించిన బోర్ ను ఈ రోజు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి(ప్రారంభించారు.సొంత నిధులతో బోర్ వేయించిన విప్లవ కుమార్ గౌడ్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మొగుదల రమేష్ గౌడ్, తోర్పునూరి నర్సింహా, సందగళ్ళ సతీష్, పాక చిరంజీవి యాదవ్, తోర్పునూరి రవి, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, చెవగొని మహేశ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక డంపులు

**మాగనూరు :** నిరుపేదలు కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల పేరుతో మాగనూరు కృష్ణ మండలాల పరిధిలోరైస్ మిల్లులు, పంట పొలాల మధ్య, రైల్వే ట్రాక్స్ సమీపంలో జోరుగా అక్రమ ఇసుక డంపులువెలు స్తున్నాయి. మాగనూర్ మండల కేంద్రం శివారులోని రోడ్డు క్యాంపు దగ్గర ట్రాక్టర్ ద్వారా ఇటీవల కొందరు ఇసుక డంపు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పర్మిషన్ తీసుకున్న ట్రాక్టర్లు ఇసుక డంపు చేసి లారీల ద్వారా హైదరాబాద్ నగరానికి తరలిస్తున్నట్లు



ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ రోడ్డులో ఎస్.ఎల్.ఎన్ రైస్‌మిల్ వద్ద అక్రమ డంపులు ఉన్నాయి.అధికారుల పర్యవేక్షణలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇసుక పక్కదారి పట్టడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారులు అక్రమార్కులకు సహకరించకుండా, అర్హులైన లబ్ధిదారుల ఇండ్లకు మాత్రమే ఇసుకను తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వారి రక్షణ బాధ్యత మాదే




**అమరావతి, నవంబర్ 13:** విశాఖ పెట్టుబడుల సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారంమాట్లాడుతూ.. దాదాపు 3500 మంది పోలీసులతో పటిష్ట భద్రత చేపట్టామన్నారు. సదస్సుకు వచ్చే ప్రతీ వీఐపీ విమానాశ్రయంలో దిగిన దగ్గర నుంచి తిరిగి వారి గమ్యస్థానానికి చేరే వరకూ రక్షణ బాధ్యత తామే తీసుకున్నామన్నారు. భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడా రాజీపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా రాష్ట్రమంతటా పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని తెలిపా రు.తీవ్రవాదంతో పాటు రాజకీయ ఉగ్రవాదంపైనా ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. భాగస్వా మ్య సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాన్ని ఉపేక్షించమని మండిపడ్డారు. ఒకప్పుడు వలసలు వెళ్లే ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్రకు ఇప్పుడు అంతా వలస వచ్చే ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి పారిపోయిన కంపెనీలు తిరిగి వస్తున్నాయం టే దానికి కారణం బ్రాండ్ సీబీఎన్, మంత్రి లోకేష్ కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదల అని పేర్కొన్నారు.

# పెట్టుబడులతో ముందుకు రండి అంతా మాదే బాధ్యత

**విశాఖపట్నం, నవంబర్ 13:** విశాఖ అద్భుతమైన సాగర తీర నగరమని.. మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుఅన్నారు.(గురువారం) ఉదయం ఇండియా–యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోందని తెలియజేశారు. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోందన్నారు. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. గూగుల్, అడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలు భారతీయులే ఉన్నారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయని.. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని.. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నామని సమావేశంలో చెప్పారు. ఇందులో భాగంగా భారత్ క్వాంటం మిషన్ ప్రారంభించిందని... దానిని అందిపుచ్చుకుని తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అలాగే డ్రోన్లు కూడా పెద్దఎత్తున వినియోగంలోకి తెస్తున్నామన్నారు. సివిల్ అప్లికేషన్లు, డిఫెన్సు రంగాల్లో వీటి తయారీ పెరగాలని... అందుకే ఏపీలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు.స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయని సీఎం అన్నారు. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు



చేస్తున్నామని తెలిపారు. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా గణనీయంగా పెరిగిందని... సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో తాము బలంగా ఉన్నామని చెప్పారు. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో పెద్దఎత్తున పోర్టులను నిర్మిస్తున్నామన్నారు. రైల్వే నెట్వర్క్ కూడా పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశంలోని వివిధ నగరాల్ని అనుసంధానం చేస్తోందని సీఎం అన్నారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని.. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోందని.. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చామని సమావేశంలో తెలిపారు.ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదని స్పష్టం చేశారు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తామన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా ఉంటుందని తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉందని సీఎం అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీకి సాటి లేదన్నారు. వీటిని ఉపయోగించుకోవాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అం దులో ఏపీ ముందుంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు



**అమరావతి :** ఏపీలో మెడికల్ కళాశాలలో (ప్రైవేటీకరణకు)వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనలో పాల్గొన్న వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీ సులు కేసు నమోదు చేశారు. పోలీసుల అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహి ంచడంతో పాటు పోలీసులను బెదిరిం చడం, విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రాజనారాయణ, మరికొందరు అనుచరులతో కలసి పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి , అడ్డుకున్న పోలీసులను నెట్టివేయడంపై పోలీసులు ఆగ్రహంతో ఉన్నారు .అనుమతులు లేవని చెప్పిన డీఎస్పీ అరవింద్, సీఐ వెంకటేశ్వర్లుతో వాగ్వాదానికి దిగారని పోలీసులు ఆరోపించారు.దీంతో వైసీపీ నాయకులపై 126(2), 351(3), 126(2), 132, 190 సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిన్న వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై ఆందోళనలునిర్వహించారు.

# విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సు

**అమరావతి, నవంబర్ 13:** మంత్రి నారాయణ (గురువారం) ఉదయం విశాఖ చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై జరిగే సదస్సుకు మంత్రి హాజరుకానున్నారు. సీఎం చంద్రబా బుతో నాయుడితో కలిసి సమావేశానికి హాజరవుతారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సదస్సులో నారా యణ ప్రసంగించనున్నారు. రేపు , ఎల్లుండి విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో మంత్రి పాల్గొన నున్నారు. భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఆర్డీయేలో పెట్టుబడులు పెట్టే సంస్థలతో ఒప్పందాలు చేసుకోనున్నారు. సస్టైయినబుల్ సిటీస్‌కు సంబంధించి భాగస్వామ్యం సదస్సులో మంత్రి నారాయణ ప్రసంగించను న్నారు.మరోవైపు సీఐఐ సదస్సు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపనున్నారు. ఈరోజు ఉదయం నోవోటెల్ హోటల్‌లో ఇండియా -యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకానున్నారు. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ ఇండియా - యూరోప్ కోపరేషన్ ఫర్ సస్టైయినబుల్ గ్రోత్ అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరుగనుంది. రౌండ్ టేబుల్ సమావేశంలో



గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై పారిశ్రామిక ప్రతినిధులతో చర్చలు జరుగనున్నాయి.అలాగే మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్ ఎండీ అలోక్ కిర్లోస్కర్, రెన్యూ పవర్ చైర్మన్ సుమిత్ సిన్హా, యాక్షన్ టెసా గ్రూప్ చైర్మన్ ఎన్ కె అగర్వాల్‌తో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. మురుగప్ప గ్రూప్ చైర్మన్ అరుణ్ అలగప్పన్, కోరమాండల్ ఇంటర్నేషనల్ ఎండీ శంకర్ సుబ్రహ్మణియన్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చైర్మన్ రాహుల్ ముంజాల్‌తో సీఎం సమావేశాలు జరుగనున్నాయి. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం సీఐఐ నేషనల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరుకానున్నారు.

# పరకామణి కేసులో టీడీపీ జోక్యం ఉండదు

**తిరుపతి:** పరకామణి చోరీ కేసుపై సీఐడీ జరుపుతున్న దర్యాప్తులో టీడీపీ జోక్యం ఉండదని, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలంటూ ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌ను కోరారు. బుధవారం సాయంత్రం తిరుపతిలోని పద్మావతి అతిథి గృహం కాన్ఫరెన్సు హాలులో ఆయన టీడీపీ నేతలతోపాటు సీఐడీ చీఫ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. శ్రీవారి పరకామణిలో ఎన్ని వందల కోట్లు కొట్టేశారో తెలియాల్సి వుందన్నారు.ఈ కేసును నెలలోనే లోక్ అదాలత్‌లో రాజీ చేయడం వెనుక ఎవరున్నదీ ప్రజలకు తెలియాల్సి వుందన్నారు. హైకోర్టు ఇచ్చిన సమయం చాలకపోతే ఇంకా వ్యవధి తీసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. టీటీడీకి ఆస్తులను బదిలీ చేసిన సమయంలో స్టాంప్ డ్యూటీ ఎవరు చెల్లించారో తేల్చాలన్నారు. దీని వెనుక ఎంత పెద్దవారున్నా వదలిపెట్టవద్దని కోరారు. నిక్కచ్చిగా, నిర్భయంగా విచారణ చేయాలని అభ్యర్థించారు. పరకామణి చోరీ కేసు రాజీకి కర్త, కర్మ, క్రియ అంతా భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి, ధనంజయరెడ్డిలేనని ఆరోపించారు.వారి



కుటుంబీకులు, బంధువుల ఆస్తులు వెలికి తీయాలని, పరకామణి చోరీ నిధులతో ఆస్తులు ఎక్కడెక్కడ కొనుగోలు చేశారో నిగ్గు తేల్చాలని కోరారు. దర్యాప్తులో తేల్చాల్సిన పలు సందేహాలకు సంబంధించి 27 అంశాలతో వినతి పత్రం ఇచ్చారు. ఆయన వెంట ఆయన వెంట తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, ఏపీ జీబీసీ చైర్‌పర్సన్ సుగుణమ్మ, ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, శాప్ చైర్మన్ రవినాయుడు, నాయీబ్రాహ్మణ కార్పొరే షన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నేతలు శ్రీధర్ వర్మ, కుమారమ్మ, మహేష్ యాదవ్, సూరా సుధాకరరెడ్డి, రజనీకాంత్ నాయుడు, పాతకం వెంకటేష్, వట్టికుంట శంకర్ తదితరులున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తుటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య నుంచీ వినతి పత్రాన్ని తీసుకున్న సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్.. ఆ పత్రాన్ని హైకోర్టుకు అందజేస్తామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తామన్నారు. లోతుగా విచారించి నిందితులకు శిక్ష పడేలా చూస్తామన్నారు. దేవుడి ఆస్తికి సంబంధించిన కేసు కాబట్టి నిర్భయంగా దర్యాప్తు చేస్తావ ని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

# వివేకా హత్య కేసులో లోతైన విచారణ జరగాలి: సునీత తరఫు న్యాయవాది

**హైదరాబాద్, నవంబర్ 13:** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో కుట్ర కోణం దాగి ఉందని




సీబీఐ కోర్టుకు వైఎస్ సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు ఆయన విన్నవించారు. అలా కాకుంటే అసలు దోషులు తప్పించుకునే ప్రమాదం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. అలాగే ఈ కేసులో లోతైన దర్యాప్తు జరిపితే ఇప్పటి వరకు వెలుగు చూడని పలు సంచలన విషయాలు బయటకు వస్తాయని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో సప్లిమెంటరి ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐని ఆదేశించాలని కోర్టును సునీత తరఫు న్యాయవాది లూథ్రా కోరారు. ?వివేకా హత్య కేసులో లోతైన దర్యాప్తు జరపాలంటూ ఆయన కుమార్తె వైఎస్ సునీత గతంలో సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా.. తన వాదనలు వినిపించారు. తదుపరి విచారణను రేపటికి అంటే.. శుక్రవారానికి కోర్టు వాయిదా వేసింది. రేపు నిందితుల తరఫున వాదనలు కొనసాగనున్నాయి.

# ఏనుగుల సంచారం అధికారులకు డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

**అమరావతి, నవంబర్ 13:** ఏనుగుల సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేయాలన్నారు. ఈ ప్రక్రియను మరింత పెంచాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటనపై పవన్ స్పందించారు. ఈ ఘటనపై పీసీసీఎఫ్, సంబంధిత అధికారులతో (గురువారం) ఉదయం డిప్యూటీ సీఎం చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని



సత్వరమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకుందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని పవన్‌కు అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామని చెప్పారు.దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ. ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయాలన్నారు. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజ్‌లతో పాటు, వాయిస్ మెసేజ్‌లు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుందని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

స్త్రీ శక్తి పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.సూపర్ సిక్స్‌లో భాగంగా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే ఈ పథకాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించి ంది. ఆగస్టు 15వ తేదీ నుంచి ఇప్పటివరకు దాదాపు మూడు నెలల పాటు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. తాజాగా రెండున్నర నెలల్లో జారీ చేసిన జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన 400 కోట్లను విడుదల చేసింది. దీనిపై తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీకి ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.




# 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి డోలా

**విశాఖపట్నం, నవంబర్ 13:** విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గురువారం మాట్లాడుతూ. గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి పాలనతో రాష్ట్ర అభివృద్ధిలో నూతన అధ్యాయం మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఊహించినదానికంటే ఎక్కువగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు.రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లోనే చంద్రబాబు, లోకేష్ కృషితో ఇప్పటి వరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో ఒక నమ్మకం,



విశ్వాసం కలిగించారన్నారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గూగుల్ సంస్థ దేశంలోనే తొలిసారి డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారంటే ఇది రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. లోకేష్ శ్రమకు ఫలితంగా, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ ది కీలక పాత్ర అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు.రేపు జరగబోయే సీసీఐ పార్టనర్షిప్ సమ్మిట్ రాష్ట్ర రూపురేఖలు మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర జీడీపీని పెంచడంలో దోహదం చేస్తుందన్నారు. వేగంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఏపీని గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారు. పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయ్యే విధంగా కాలానుగుణ కార్యాచరణ కూడా చేపడతామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలకు భూములిస్తుంటే వైసీపీ దుర్మార్గపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి హయాంలో అన్ని భూ కబ్జాలు.. భూ దోపిడీలే అంటూ వ్యాఖ్యలు చేశారు. అందుకే అప్పుడు పారిపోయిన కంపెనీలు తిరిగి ఇప్పుడు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# దుష్ట పరిపాలనకు చరమగీతం పాడతాం



**చెన్నై:** గడిచిన నాలుగున్నరేళ్లుగా మాయమాటలతో కపట నాటకా లాడుతున్న దుష్టశక్తుల పాలనకు చరమగీతం పాడను న్నామని, వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాశక్తి విలువ తెలియజేస్తామని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) నేత విజయ్ ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం ఉదయం ఆయన ఓ సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. అయితే ఎక్కడా డీఎంకే పేరు ప్రస్తావించకుండా ఆ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు పాల్పడుతోందంటూ ఆరోపణలు చేశారు. ఇటీవల కాలంలో పాలన, అధికారం తమ చేతుల్లో వుందని విర్రవీగుతున్న ఓ పార్టీ ఎప్పటిలాగే ప్రత్యర్థులపై అపవాదులను, పసలేని ఆరోపణలను, విమర్శలు చేయడానికి సిద్ధమైపోయిందన్నారు. ఆ పార్టీ పేరు ఏమిటో తన ప్రకటన ద్వారానే అందరికీ ఈపాటికీ తెలిసే ఉంటుందని డీఎంకేని పరోక్షంగా ప్రస్తావించారు. అవినీతి అక్రమాలకు పెట్టింది పేరుగా ఉన్న ఆ పార్టీ ప్రస్తుతం టీవీకేపై దుమ్మెత్తి పోయడాన్నే పనిగా పెట్టుకుందని విజయ్ విమర్శించారు. 1969 నుండి ఆ పార్టీ తన ప్రత్యర్థులపై అపవాదాలు వేయడాన్నే పనిగా పెట్టుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతూనే ఉందన్నారు. ప్రస్తుతం ఆ పార్టీ తమ సిద్ధాంతాలను తెలిపి ప్రచారం చేయడానికి బదులుగా ఎప్పటిలాగే తమిళనాడు, తమిళ భాష, తమిళ జాతి, సంప్రదాయం అంటూ ఊదిన శంఖాలనే మళ్ళీ మళ్లీ ఊది ప్రజల చెవుల్ని ఊదరగొడుతోందని విజయ్ విమర్శించారు. తాజాగా 'మే?ళ్ ఉత్సవాలు' పేరుతో అటకెక్కిన పాత గ్రంథాలను, తాళపత్రాల దుమ్ముధూళి తట్టి ప్రదర్శన శాలలు నిర్వహించే స్థితికి ఆ పార్టీ దిగజారి పోయిందని విమర్శించారు. పార్టీ పతాకం 75 యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఉత్సవాల్లోనూ టీవీకేపైనే విమర్శలు చేశారని, వీటన్నింటికీ తోడు 'సర్'కు వ్యతిరేకంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన ధర్నాల్లోనూ టీవీకేపైనే తీవ్ర విమర్శలు చేశారని విజయ్ పేర్కొన్నారు. ప్రజాబలంతో దూసుకు వస్తున్న టీవీకే ధాటికి రాష్ట్రంలోని అవినీతి అక్రమాల ప్రభుత్వం కుప్పకూలి పడటం ఖాయమని ఆయన జోస్యం చేశారు.

# దిల్లీలో మరోసారి పేలుడు శబ్దం- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ స్థానికులు




**ఢిల్లీ :** దిల్లీలో మరోసారి పేలుడు శబ్దం స్థానికులను భయాందోళనకు గురిచేసింది. మహిపాల్‌పుర్‌లో పేలుడు శబ్దం వచ్చిందని స్థాని కులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. హుటా హుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది ఎలాంటి పేలుడు ఆనవాళ్లు లేవని తెలిపింది. ఓ బస్సు టైరు పేలడంతోనే ఆ శబ్దం వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. మహిపాల్‌పుర్ ప్రాంతంలోని రాడిసన్ హెూటల్ సమీపంలో గురువారం ఉదయం పెద్ద శబ్దం వినిపించడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఉదయం 9:18 గంటల సమయంలో ఈ సంఘటనకు సంబంధించి అగ్నిమాపక శాఖకు కాల్ వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ సంఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక దళం, పోలీసు బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. టైర్ పగలడం వల్లనే శబ్దం సంభవించిందని పోలీసులు నిర్ధరించారు. ఎలాంటి పేలుడు జరగలేదని ధ్రువీకరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు, స్థానిక పోలీసులు పేలుడు జరిగినట్లు సంకేతాలు ఏమీ కనిపించలేదని పేర్కొన్నారు. ధౌలా కువాన్ వైపు వెళుతున్న బస్సు వెనుక టైర్ పేలిపోయిందని, అందువల్ల శబ్దం వినిపించిందని ఓ అధికారి తెలిపారు. పరిస్థితి సాధారణంగానే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. కాగా నవంబర్ 10 న దేశ రాజధాని దిల్లీలో జరిగిన కారు పేలుడు తరువాత అధికారులు రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పేలుడు ఘటనతో రాజధానిలో భద్రత కట్టుదిట్టం!మరోవైపు పేలుడుకు సంబంధించి, వివిధ రాష్ట్రాలకు చెందిన భద్రతా దళాలు పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు ఇతర బాంబు తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వారం ప్రారంభంలో హరియాణాలోని ఫరీదాబాద్?లో పలువురిని అరెస్టు చేశారు. పేలుడు జరగడానికి కొన్ని రోజుల ముందు జమ్మూ కశ్మీర్‌లో కొంతమందిని అరెస్టు చేశారు. పేలుడు జరిగిన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ కూడా మాడ్యూల్‌లో సభ్యుడని పోలీసులు తెలిపారు. మాడ్యూల్‌లో భాగమైన మరో ఇద్దరు వైద్యులతో అతనికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా దిల్లీ ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ పేలుడుకు కారణమైన కారులో లభించిన నమూనాలతో డాక్టర్ ఉమర్ నబీ డీఎన్ఏ మ్యాచ్ అయినట్లు పోలీసులు తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్ ఈ విషయాన్ని ధ్రువీకరించినట్లు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అంతకుముందు ఎర్రకోట వద్ద పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న ఉమర్ కూడా ప్రాణాలు కోల్పోయి ఉంటాడని అధికారులు అనుమానించారు. ఈ క్రమంలోనే పుల్వామాలోని అతడి కుటుంబసభ్యుల నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. తాజాగా కారు నుంచి లభ్యమైన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలింది. దీంతో పేలుడు జరిగే సమయానికి అతడు వాహనంలోనే ఉన్నాడని అధికారులు నిర్ధరించారు.

# బంగాల్‌లో ఎస్ఐఆర్ ఇప్పటివరకు 34లక్షల మంది ఆధార్ కార్డుదారులు మృతి



**బంగాల్ :** బంగాల్ లో ఆధార్ ప్రవేశపెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 34 లక్షల మంది మరణించారని యూఐడీఏఐ అధికారులు ఎన్నికల సంఘానికి తెలిపారు. బంగాల్?లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతున్న నేపథ్యంలో యూఐ డీఏఐ అధికారులు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ మధ్య కీలక సమావేశం జరిగింది. ఓటర్ల జాబితాను ధ్రువీకరించడానికి, అందులోని వ్యత్యాసాలను గుర్తించడానికి అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్ని రాష్ట్ర సీఈఓలను కోరుతూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. "మరణించిన ఓటర్లు, జాబితాలో నకిలీ పేర్లకు సంబంధించి ఈసీకి అనేక ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో మరణించిన వారిని గుర్తించేందుకు, జాబితా నుంచి తొలగించేందుకు యూఐడీఏఐ మాకు సహాయ పడుతుందని భావిస్తున్నాం" అని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఆధార్ ఎక్కువ బ్యాంకు ఖాతాలకు అనుసంధానమై ఉన్నందున ఈసీ అధికారులు బ్యాంకుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. ఏళ్ల తరబడి నుంచి అప్‌డేట్‌లు జరగని ఖాతాల వివరాలు బ్యాంకులు అందించాయి. ఈ సమాచారం ఆధారంగా ఓటర్ల జాబితాలో మరణించిన వారిని గుర్తించడం సులభమవుతుందని ఓ అధికారి చెప్పారు. మరోవైపు బంగాల్ అంతటా ప్రస్తుతం మరణించిన, నకిలీ ఓటర్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓ)లు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల సమాచారాన్ని సేకరిస్తున్నారని, 2025 ఎన్నికల జాబితాల ఆధారంగా ఎన్యూమరేషన్ ఫారమ్‌లు పంపిణీ చేస్తూ ధ్రువీకరణ ప్రక్రియ చేపడుతున్నారని పేర్కొన్నారు. అలా వారు సేకరించిన డేటాను 2002 ఎన్నికల జాబితాలతో పోల్చి వచ్చిన సమాచారాన్ని నిర్ధరిస్తున్నామని వెల్లడించారు. సీఈఓ కార్యాలయం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం, బుధవారం రాత్రి 8 గంటల వరకు రాష్ట్రంలో 6.98 కోట్లకు పైగా (91.19 శాతం) గణన ఫారాలను పంపిణీ చేశారు. డ్రాఫ్ట్ రోల్‌లో చనిపోయిన లేదా నకిలీ ఓటర్లు ఉన్నట్లు తెలితే అందుకు సంబంధిత బీఎల్ఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ధ్రువీకరణ ప్రక్రియలో కచ్చితత్వం, అప్రమత్తతను నిర్ధరించాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఈఆర్ఓ) సూచించినట్లు వారు తెలిపారు. ఎస్ఆర్‌పై మమతా ఫైర్?!అంతకుముందు ఎస్ఐఆర్‌పై బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రజలను వేధిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు ఈ ప్రక్రియను ఎందుకింత హడావుడిగా నిర్వహిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. దీన్ని వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ అనేది రెండు, మూడు నెలల్లోనే పూర్తయ్యే ప్రక్రియ కాదని, దీనిని బలవంతంగా నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు బీజేపీ తనను జైలుకు పంపినా, గొంతు కోసినా సరేనన్నారు. కానీ, ప్రజల ఓటు హక్కును కాలరాయొద్దని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ పేరుతో ప్రజలను కేంద్ర సర్కారు దోచుకుంటోందని ఆరోపించారు .బంగాల్, తమిళనాడుతో సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఇటీవల ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభమైంది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయనున్నట్లు ఎన్నికల కమిషన్? తెలిపింది. దీన్ని వ్యతిరేకిస్తూ బంగాల్‌లో నిరసనలు కొనసాగు తున్నాయి. ఇటీవల మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

# బిహార్‌లో ఓటింగ్ 5 శాతం పెరిగిన ప్రతిసారీ అధికార మార్పిడి




**బిహార్:** యావత్తు దేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది ఎవరో? ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో? అనేది కొద్ది గంటల్లో తేలిపోనుంది. నవంబరు 11న రెండో దశ పోలింగ్ ముగిసిన తర్వాత వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఎన్డీయే అధికారం నిలబెట్టుకోబోతోందని ఢంకా బజాయించాయి. ఓ సర్వే అయితే ఏకంగా 150 నుంచి 170 సీట్లలో విజయం సాధి స్తుందని అంచనా వేసింది. అయితే, బిహార్ రాష్ట్ర ఎన్నికలో చరిత్రలోనే తొలిసారి రికార్డుస్థాయి ఓటింగ్ నమోదు కావడంతో అధికార కూటమిలో గుబులు రేపుతోంది. గతంలో ఓటింగ్ శాతం ఐదుకు మించి పెరిగినప్పుడల్లా ప్రభుత్వాలు మారడమే ఇందుకు కారణం. బిహార్‌లో మొత్తం 66.91 శాతం ఓటింగ్ నమోదయ్యింది. నవంబరు 6న జరిగిన తొలి దశలో 65.08 శాతం పోలింగ్ నమోదైతే. రెండో దశలో దానిని మించి 68.76 శాతం మంది ఓటేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో నమోదైన 57.29 శాతంతో పోల్చితే ఇది 9.62 శాతం అధికం. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాగే ఓటింగ్ ఐదు శాతానికి మించి పెరిగిన మూడు సందర్భాల్లోనూ ప్రభుత్వాలు మారిపోయిన చరిత్ర ఉంది. తొలిసారి 1967 ఎన్నికల్లో అంతకు ముందు 1962లో నమోదయిన 44.5 శాతం కంటే 7 శాతం అధికంగా పోలింగ్ నమోదుకావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కో ల్పోయింది. ఏడాది కాంగ్రేస్సేతర పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి.

# అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడికి 9 సంస్థలు




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట కారు పేలుడు కేసు దర్యాప్తు అల్ ఫలాహ్ యూనివర్సిటీచుట్టూ తిరుగుతున్నది. ఈ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు 9 సంస్థలను నిర్వహించాడు. రూ. 7.5 కోట్ల మోసం కేసులో అరెస్టైన ఆయన జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ ట్రస్టీ జావేద్ అహ్మద్ సిద్ధిఖీ ఈ యూనివర్సిటీకి నిధులు సమకూర్చాడు. ఈ నేపథ్యంలో ఈ నిధులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తున్నది. కాగా, మధ్యప్రదేశ్‌కు చెందిన జావేద్ అహ్మద్ సిద్ధిఖీకి విస్తారమైన కార్పొరేట్ నెట్‌వర్క్ ఉన్నది. ఢిల్లీలోని జామియా నగర్‌లో అల్ ఫలాహ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ఉన్న అల్ ఫలాహ్ హౌస్ చిరునామాతో విద్య, సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవలు, ఇంధన రంగాలకు చెందిన 9 కంపెనీలున్నాయి. మొదటి కంపెనీ అల్ ఫలాహ్ ఇన్వెస్ట్‌మెంట్ 1992లో ప్రారంభమైంది. అల్ ఫలాహ్ మెడికల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఫౌండేషన్, అల్ ఫలాహ్ ఎడ్యుకేషన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంజెహెచ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, అల్ ఫలాహ్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, టార్బియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థలను సిద్ధిఖీ నిర్వహించాడు.

# ఢిల్లీ బాంబ్ బ్లాస్ట్ కేసు పోలీసులకు చిక్కిన మూడో కారు




**ఢిల్లీ:** గత సోమవారం దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్ర కోట దగ్గర కారు బాంబ్ బ్లాస్ట్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఆత్మాహుతి బాంబు దాడిలో 11 మంది అమాయక పౌరులు చనిపోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడింది డాక్టర్ ఉమర్ నబీగా పోలీసులు తేల్చారు. కారులో దొరికిన కాలు నుంచి సేకరించిన డీఎన్ఏ.. ఉమర్ తల్లి డీఎన్ఏతో మ్యాచ్ అయింది. ఇక, ఇదే కేసుకు సంబంధించి ఉమర్ బంధువు ఫహీమ్‌ను ఫరీదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఖాండ్వాలిలో కారు పార్క్ చేసింది ఫహీమేనని గుర్తించారు. మూడో కారు స్వాధీనంఉగ్రవాదులు మొత్తం నాలుగు కార్లతో పేలుళ్లకు కుట్ర చేశారు. ఉమర్ ఐ20 కారులో ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. తాజాగా, మూడో కారును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐ20, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కార్లు ఉమర్ పేరు మీద రిజిస్టర్ అయి ఉన్నాయి. మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు ముజంమిల్ పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. మారుతీ బ్రీజా కారు డాక్టర్ షహీనా పేరు మీద రిజిస్టర్ అయి ఉంది. దర్యాప్తు సంస్థలకు అల్ఫల కాలేజీలో కీలక ఆధారాలు దొరికాయి. ఉగ్రవాదులు కాలేజీలోని ల్యాబ్ నుంచి పలు కెమికల్స్ సేకరించినట్లు తెలుస్తోంది. దాదాపు 20 లక్షల రూపాయల డబ్బుల్ని కూడా సేకరించి ఉమర్‌కు ఇచ్చారు. గ్రూప్ సభ్యులంతా సిగ్నల్ యాప్‌లో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. అధికారులు ఒక్కొక్కరిగా కేసుతో సంబంధం ఉన్నవారిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మొత్తం ఆరుగురిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారిస్తున్నారు. వీరిలో ఫరీదాబాద్‌కు చెందిన కారు డీలర్ కూడా ఉన్నాడు. బాంబ్ బ్లాస్ట్ జరిగిన ఐ20 వైట్ కారును అమ్మింది అతడే. బాంబు దాడి జరగడానికి 13 రోజుల ముందే అతడు నిందితుడికి కారు అమ్మాడు.

# మద్యం కుంభకోణం కేసు




**ఛత్తీస్‌గఢ్ :** మద్యం కుంభకోణం కేసులో ఈడీ కీలక చర్యలు తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి తనయుడు భూపేష్ బఘేల్ కొడుకు చైతన్య బాఘేల్‌కు చెందిన రూ.61.20కోట్ల విలువైన ఆస్తులను తాత్కాలిక ఈడీ జప్తు చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 కింద చర్యలు తీసుకుంది. ఈడీ వివరాల ప్రకారం.. స్వాధీనం చేసుకున్న ఆస్తుల్లో రూ.59.96కోట్ల విలువైన 364 ప్లాట్లు, వ్యవసాయభూమి సహా స్థిరాస్తులు ఉన్నాయి. అలాగే, బ్యాంక్ బ్యాలెన్స్, స్థిర డిపాజిట్‌లతో సహా రూ.1.24కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో మద్యం కుంభకోణంపై మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఈడీ తెలిపింది. రూ.2500కోట్ల విలువై మద్యం సిండికేట్‌లో చైతన్యది కీలకపాత్రని ఈడీ పేర్కొంది. ఈ నిధుల సేకరణ, పంపిణీకి సంబంధించిన అన్ని ప్రధాన నిర్ణయాలన్నీ ఆయన ఆదేశాల మేరకు తీసుకున్నట్లుగా ఆరోపించింది. చైతన్య బాఘేల్ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని అందుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. అక్రమంగా సంపాదించిన ఆదాయాన్ని తన రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా వైట్‌గా మార్చాడని పేర్కొంది. చైతన్య బాఘేల్ మద్యం కుంభకోణం నుంచి పొందిన నేర ఆదాయం తన యాజమాన్య సంస్థ మెస్సర్స్ బాఘేల్ డెలవలపర్స్ ఆధ్వర్యంలో తన రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ విఠల్ గ్రీన్‌ను అభివృద్ధి చేయడానికి ఉపయోగించారని చెప్పింది. చైతన్య బాఘేల్‌ను మద్యం కుంభకోణం కేసులో ఈ ఏడాది జులై 18న అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసులో అనిల్ తుతేజా (మాజీ ఐఏఎస్), అరవింద్ సింగ్, త్రిలోక్ సింగ్ ధిల్లాన్, అన్వర్ ధేబర్, అరుణ్ పాటి త్రిపాఠి (ఐటీఎస్), కవాసి లఖ్మా (మాజీ ఎక్సైజ్ మంత్రి) ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జప్తు చేసిన రూ.61.20కోట్లు సుమారు.. రూ,215కోట్ల స్థిరాస్తుల స్వాధీనంలో భాగమేనని ఈడీ తెలిపింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొంది.

# భారత్‌తో యుద్ధానికి పూర్తి సిద్ధంగా ఉన్నాం



**పాకిస్థాన్ :** రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశం రెండు దేశాలతో యుద్ధానికి సిద్ధంగా ఉందంటూ ప్రకటించారు. తూర్పు సరిహద్దులోని భారత్ పశ్చిమ సరిహద్దులో తాలిబన్లతో రెండు వైపులా యుద్ధానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నామంటూ ప్రకటించారు. ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. 'మేము రెండు వైపులా యుద్ధానికి సిద్ధంగా ఉన్నాము. తూర్పు (భారతదేశం), పశ్చిమ సరిహద్దు (అఫ్ఘానిస్థాన్) దేశాలను రెండింటినీ ఎదుర్కోవడానికి మేము పూర్తి సన్నద్ధతతో ఉన్నాం. ఈ యుద్ధంలో అల్లా మాకు అన్ని విధాలుగా సాయం చేస్తాడు' అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పేలుడు ఘటన వేళ ఖవాజా వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా, పాక్‌లో రెండు రోజుల క్రితం ఆత్మాహుతి దాడి ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇస్లామాబాద్‌లోని ఓ కోర్టు ఆవర ణలో కారులో బాంబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించగా.. 36 మంది గాయపడ్డారు. ఈ ఆత్మాహుతి బాంబు దాడికి తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ బాధ్యత వహించింది. అయితే, ఈ దాడి విషయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. భారత్‌ను దోషిగా చూపే ప్రయత్నం చేశారు. న్యూఢిల్లీ మద్దతు గ్రూపుల ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు.

# అఫ్ఘాన్‌లో మరోసారి భూకంపం



**అఫ్ఘానిస్థాన్:** అఫ్ఘానిస్థాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. తాజాగా మరోసారి అక్కడ భూమి కంపించింది. గురువారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.6గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 140 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. అయితే, ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. కాగా, అఫ్ఘాన్‌లో పది రోజుల్లో భూకంపం సంభవించడం ఇది మూడోసారి కావడం గమనార్హం. కాగా, ఈ నెల 4వ తేదీన అఫ్ఘాన్‌ను అత్యంత శక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. 6.3తీవ్రతతో సంభవించిన ఈ భూకంపం ధాటికి 27 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 1,000 మంది గాయపడ్డారు. ఈ విపత్తులో దేశంలోనే అత్యంత అందమైన మసీదుల్లో ఒకటి దెబ్బతిన్నట్లు తాలిబన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ అమర్ తెలిపారు.

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది



సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్– ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రం గా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

### విధ్వంస రచనకు రూమ్ నంబర్ 17

### ఇక్కడి నుంచే ముష్కరుల పథకరచన

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్‌కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్‌తోపాటూ పెన్‌డ్రైవ్‌లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్దాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్దాలను కొనుగోలు చేసేందుకు వైట్‌కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷–లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.




దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్–ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్‌కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷–లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్‌డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్‌కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ఆ డైరీల్లో 25 మంది వ్యక్తుల పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా జమ్మూకశ్మీర్, ఫరీదాబాద్‌కు చెందిన వారని గుర్తించారు. దీంతోపాటు నవంబరు 8 నుంచి 12 వరకు తేదీలను ప్రస్తావించినట్లు సమాచారం. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ఎ÷–లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఈ ఉగ్ర కుట్రను అమలుచేసే బాధ్యతను ప్రధానంగా ఉమర్‌కు అప్పగించినట్లు సమాచారం. ఇందుకోసం నిందితులు దాదాపు రూ.20 లక్షల వరకు నిధులు సేకరించి ఆ మొత్తాన్ని ఉమర్‌కు ఇచ్చినట్లు దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి. ఈ డబ్బును వినియోగించి 20 క్వింటాళ్లకు పైగా ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను గురుగ్రామ్, నూహ్ తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. ఈ పదార్థాలను వినియోగించి వారు ఐఈడీ బాంబులను తయారుచేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు భావిస్తున్నారు. అయితే, వీరి కుట్రలను పోలీసులు భగ్నం చేశారని దర్యాప్తు వర్గాలు పేర్కొన్నాయి.

# పేలిన కారులో ఉన్నది ఉమర్ నబీయే

- డిఎన్‌ఎతో పోల్చి చూసి గుర్తింపు
- పేలుడుకు ముందు అక్కడే తచ్చాడినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్దారణకు వచ్చారు.గత సోమవారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్ఏను ఆమె డీఎన్ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఏడాది జనవరిలో ఎర్ర కోట వద్ద డాక్టర్ ముజమ్మిల్ పలుసార్లు రెక్కీ నిర్వహించినట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు ఎర్ర కోటపై దాడి చేసేందుకు భారీ కుట్ర జరిగిందని, అందులో భాగంగానే ఈ రెక్కీ జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే ఆ సమయంలో అక్కడ పటిష్టమైన పోలీసు పెట్రోలింగ్ ఉండడంతో వారి కుట్ర భగ్నమైందని చెప్పారు. ఃాబ్రీ మసీదు కూల్చివేత జరిగిన డిసెంబర్ 6న భారీ పేలుడుకు రెడ్ ఫోర్ట్ సమీపంలో పేలుడుకు గురైన కారును నడుపుతున్న డాక్టర్ ఉమర్ నబీ కుట్ర పన్నినట్లు బుధవారం అధికార వర్గాలు వెల్లడించాయి. అంతర్రాష్ట్ర వైట్ కాలర్ జైషే మొహమ్మద్ ఉగ్ర మాడ్యుల్‌తో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణపై అరెస్టయిన 8 మందిని పోలీసులు ప్రశ్నించగా ఈ సంచలన వివరాలు వెల్లడైనట్లు ఆ వర్గాలు చెప్పాయి. ఢిల్లీ బాంబు పేలుడు ఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. ఫరీదాబాద్ పరిధిలోని ధౌజ్ గ్రామంలో 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ సంస్థ హర్యానా రాజధానికి కేవలం 30 కి.మీ దూరంలోనే ఉంది. వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌కు, రాడికలైజ్డ్ నిపుణుల బృందం తలపెట్టిన ఒక మారణహోమానికి కేంద్ర బిందువుగా మారింది. పోలీసులు, ఇతర దర్యాప్తు బృందాలు పలువురు సిబ్బందిని ప్రశ్నించారు. డాక్టర్ ఉమర్ కాకుండా, ఉగ్ర దాడికి సహకరించారని అనుమానిస్తున్న, జైషే మహ్మద్‌తో సంబంధం ఉన్న అతని ఇద్దరు సహాయకులు డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ షాహిన్ షాహిద్‌లు కూడా ఇదే విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారు. డాక్టర్ షకీల్‌ను అరెస్ట్ చేయడంతో తనను కూడా అరెస్ట్ చేస్తారన్న భయంతో ఉమర్ సోమవారం కారు బాంబు పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్నారు. డాక్టర్ షాహిన్ కారు నుంచి రైఫిళ్లు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆరుగురిని యూనివర్సిటీ నుంచి అరెస్ట్ చేశారు. పేలుడు అనంతరం మరో డాక్టర్ నిసర్–ఉల్–హసన్ పరారీలో ఉన్నాడు. హసన్ ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. దేశ ద్రోహ కార్యకలాపాలకు పాల్పడ్డాడన్న ఆరోపణపై ఆయనను శ్రీ మహరాజ హరి సింగ్ హాస్పిటల్ నుంచి జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విధుల నుంచి తొలగించారు.



# బ్లాస్ట్‌కు ముందు మసీదుకు వెళ్లిన ఉమర్

- సిసి టివి కెమెరాల్లో దృశ్యాలు నమోదు



**న్యూఢిల్లీ,నవంబర్13:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బ్లాస్ట్‌కు ముందు డాక్టర్ ఉమర్ నబీ ఓల్డ్ ఢిల్లీ లోని ఓ మసీదును సందర్శించారు. తుర్క్‌మాన్‌గేట్ ఎదురుగా ఉన్న రాంలీలా మైదాన్ సమీపంలోని మసీదునుంచి ఉమర్ బయటకు వస్తున్న దృష్యాలు అక్కడే ఉన్న నిఘా కెమెరాలో నిక్షిప్తమై ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో అతడు మసీదును సందర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 10 నిమిషాలపాటూ అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత ఎర్రకోటవైపు వెళ్లినట్లుగా సమాచారం. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్దారణకు వచ్చారు. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
నేడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# నేటి నుంచి సౌతాఫ్రికాతో తొలిటెస్ట్

**• జట్టులోకి తిరిగి వచ్చిన పంత్**



**న్యూఢిల్లీ,నవంబర్13:** దాదాపు నాలుగు నెలల విరామం అనంతరం టీమ్ఇండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తున్నాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో పంత్ కాలికి గాయమైన విషయం తెలిసిందే. ఎముక విరగడంతో అతడు క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే పంత్ బెంగళూరు వేదికగా సౌతాఫ్రికా ఏ జట్టుతో భారత్ ఏ జట్టు తలపడిన మ్యాచ్ ద్వారా తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. అలాగే శుక్రవారం నుంచి దక్షిణాఫ్రికాతో జరగనున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఆడనున్నాడు. ఈ నేపథ్యంలో గాయం తర్వాత తిరిగి మైదానంలోకి రావడం అనుకున్నంత తేలిక కాదని రిషబ్ పంత్ అన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ పోస్ట్ చేసింది. 'గాయం తర్వాత పునరాగమనం చేయడం అంత తేలిక కాదు. కానీ దేవుడు చాలా దయగలవాడు. ఆయన చాలాసార్లు నన్ను ఆశీర్వదించాడు. అలాగే ఈసారి కూడా దేవుడు నన్ను కరుణించాడు. తిరిగి రావడం నాకు చాలా ఆనందంగా ఉంది. గాయం నుంచి కోలుకొనే సమయంలో నా తల్లిదండ్రులు, కుటుంబం, అందరూ నాకు మద్దతుగా నిలిచారు' అని పంత్ అన్నాడు. 'నేను నా నియంత్రణలో ఉన్న విషయాల మీదే దృష్టిపెట్టగలను. అదృష్టం అనేది మన చేతుల్లో ఉండదు. కాబట్టి నేను దాని గురించి ఆలోచించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. మనకు నచ్చే పనులనే చేస్తూ ఉండాలి. ఏ పని చేసినా ఆస్వాదిస్తూ చేయాలి. దానికోసం 100 శాతం ఎఫర్ట్స్ పెట్టాలి' అని రిషభ్ పంత్ పేర్కొన్నాడు.

# ఐపిఎల్ వేలంపై ఉత్కంఠకు తెర

**అబుదాబి వేదికగా డిసెంబర్ 16న వేలం**

**న్యూఢిల్లీ,నవంబర్13:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రిటెన్షన్ గడువుకు ముందే వేలం తేదీ, వేదికలు ఖరారయ్యాయి. ఊహించినట్టుగానే ఈసారి కూడా గల్ఫ్ దేశంలోనే యాక్షన్‌కు ఐపీఎల్ పాలక మండలి ఆమోదం తెలిపింది. గత రెండు సీజన్లకు విదేశాల్లోనే వేలం పాట నిర్వహించారు. ఈసారి కూడా అదే ఆనవాయితీని కొనసాగించింది ఐపీఎల్ కార్యవర్గం. ఫ్రాంచైజీ యజమానులు సైతం ఓకే అనడంతో అబుదాబీలో డిసెంబర్ 16వ తేదిన క్రికెటర్లపై నోట్ల వర్షం కురువనుంది. పదిహేడో సీజన్ వేలం దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో జరిగాయి. 19వ సీజన్ మినీ వేలం అబుధాబీలో నిర్వహిస్తారనే వార్తలు వినిపించాయి. ఇదే వేదికను ఖరారు చేసిన విషయాన్నిముందుగానే ఫ్రాంచైజీ యజమానులకు నిర్వాహకులు చెప్పారు. అయితే.. ఐపీఎల్ ఛైర్మన్




అరుణ్ ధుమాల్ లేదా బీసీసీఐ అధికారికంగా ప్రకటన చేయడమే తరువాయి అనుకుంటుండా.. డేట్, వెన్యూ ఫిక్స్ అనే వార్త వచ్చేసింది. నవంబర్ 15 సాయంత్ర వరకూ రిటెన్షన్ జాబితాను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంది. ఐపీఎల్ వేలం తేదీ రావడంతో రికార్డు ధర పలికేదుఎవరు ఏ జట్టు ఎవరిని కొటుంది ఎవరిని వదిలేస్తుంది అనే చర్చలు జోరందుకోనున్నాయి. ప్రతిభావంతులపై కోట్లు కుమ్మరించేందుకు ఫ్రాంచైజీలు కసరత్తు షురూ చేయనున్నాయి. గత సీజన్‌లో రిషభ్ పంత్ రూ.27 కోట్లతో అత్యధిక ధర పలుకగా.. శ్రేయాస్ అయ్యర్ రూ.26.75 కోట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్, అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ కొనగా.. వెంకటేశ్ అయ్యర్‌ను రూ.23.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ అట్టిపెట్టుకుంది. ఈసారి వెంకటేశ్‌ను కోల్‌కతా వదులుకోవడం ఖాయమని తెలుస్తోంది.

# కెకెఆర్ అసిస్టెంట్ కోచ్‌గా షేన్ వాట్సన్

**• జట్టుతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి**

**కోల్‌కతా,నవంబర్13:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు షేన్ వాట్సన్‌ను కేకేఆర్ జట్టులోకి తీసుకుంది. మాజీ ఆల్‌రౌండర్ కేకేఆర్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం వెల్లడించింది. ఆస్ట్రేలియా తరఫున 59 టెస్టులు, 190 వన్డేలు, 58 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచులు ఆడిన వాట్సన్.. ఇంటర్నేషనల్ కెరీర్‌లో 10వేలకుపైగా పరుగులు చేశాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 280 కంటే ఎక్కువ వికెట్ల పడగొట్టాడు. వాట్సన్ 2007, 2015లో ప్రపంచకప్ గెలిచి ఆస్ట్రేలియా జట్టులో కీలకపాత్ర పోషించాడు. 2008 నుంచి 2020 వరకు ఐపీఎల్‌లో పలు జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో 145 మ్యాచ్‌లు ఆడాడు. రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగాడు. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక వాట్సన్ ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌లో కోచ్, మెటర్ పాత్రలు పోషించాడు. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్‌గా అవతారమెత్తిన వాట్సన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేకేఆర్ కోచింగ్ గ్రూప్, ప్లేయర్స్‌తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. కోల్‌కతాకు మరో టైటిల్‌ను తీసుకువచ్చేందుకు తాను



ఎదురుచూస్తున్నానని చెప్పాడు. కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ మాట్లాడుతూ వాట్సన్‌ను కేకేఆర్ ఫ్యామిలీలోకి స్వాగతించడానికి సంతోషిస్తున్నామన్నారు. ఆటగాడిగా, కోచ్‌గా అతనికున్న అనుభవం జట్టుకు ఎంతో దోహదపడుతుందని చెప్పాడు. అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ ఇటీవల హెడ్‌కోచ్‌గా నియమించింది. ముంబయి మాజీ ఆల్ రౌండర్ అయిన నాయర్‌కు కేకేఆర్‌తో చాలా రోజులుగా అనుబంధం ఉన్నది. అయితే, ఐపీఎల్ 2025లో జట్టు ప్రదర్శన పేలవంగా ఉండగా.. కేకేఆర్ జట్టును బలోపేతం చేయాలని భావిస్తుంది. కేకేఆర్ గత సీజన్‌లో ఆడిన 14 లీగ్ మ్యాచుల్లో కేవలం ఐదింట్లో గెలిచింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది.

# చెలరేగిపోతున్న లక్ష్యసేన్

**• సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు**




**టోక్యో,నవంబర్13:** ఈ సీజన్‌లో చెలరేగిపోతున్న లక్ష్యసేన్ జపాన్‌లో తనఫామ్ చూపిస్తున్నాడు. కుమమొటో మాస్టర్స్ లో క్వార్టర్గ్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. గురువారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో అతడు సింగపూర్ షట్లర్ జియా హెంగ్ జాసన్‌ను చిత్తు చేశాడు. మరో భారత ఆటగాడు హెచ్ఎస్ ప్రణయ్ కథ రెండో రౌండ్‌లోనే ముగిసింది. వరుస సెట్లలో విఫలమైన అతడు చేతిలో కంగుతిన్నాడు. క్వార్టర్స్‌లో అడుగుపెట్టడం ద్వారా పురుషుల సింగిల్స్‌లో భారత పతకం ఆశలను లక్ష్యసేన్ సజీవంగా ఉంచాడు. ఏడోసీడ్ అయిన లక్ష్యసేన్ కుమమొటో మాస్టర్స్‌లో తన తడాఖా చూపించాడు. తొలి రౌండ్ నుంచి దుమ్మురేపుతున్న భారత షట్లర్ ప్రీ క్వార్టర్స్‌లో జియా హెంగ్ జాసన్( సింగపూర్)ను మట్టికరిపించాడు. 39 నిమిషాల పాటు సాగిన పోరులో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు సేన్. తొలి సెట్‌ను 21-13తో అలవోకగా గెలుచుకున్న అతడు.. రెండో సెట్‌ను సైతం 21-11తో సొంతం చేసుకున్నాడు. సెమిస్ బెర్తు కోసం 2021 వరల్డ్ ఛాంపియన్ లేహ్ కీన్ యెవ్‌తో లక్ష్యసేన్ తలపడనున్నాడు.

# కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్

**• సత్తా చాటుతామన్న స్పిన్నర్ కేశవమహరాజ్**

**న్యూఢిల్లీ,నవంబర్13:**ప్రస్తుతం దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులోభాగంగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. కోల్‌కతా వేదికగా భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14న, గువాహటి వేదికగా రెండో టెస్ట్ నవంబర్ 22న ప్రారంభం కానున్నాయి. దక్షిణాఫ్రికా గత 15 సంవత్సరాలుగా భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవలేదు. ఇటీవల ఆ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించింది. టెస్ట్ సిరీస్‌ను 1-1తో డ్రా చేసుకుంది. ఈనేపథ్యంలో భారత్‌లో ఎలాగైనా సత్తా చాటాలని సౌతాఫ్రికా ఉవ్విళ్లూరుతోందని, ఆ జట్టు కీలక స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అంటున్నాడు. 'భారత్‌లో భారత్‌ను ఓడించాలని మేమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. మాకు తెలుసు.. ఈ టూర్ చాలా కఠినమైనదని. భారత్‌లో ఆడటం మాకు పెద్ద పరీక్షే. అయినా మమ్మల్ని మేం నిరూపించుకోవడానికి ఇదో అద్భుత అవకాశం. పాకిస్థాన్‌లో ఉన్నట్లుగా ఇక్కడ పూర్తి స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ ఉంటుందని నేను




అనుకోవడం లేదు. భారత్‌లో మంచి పిచ్‌లుంటాయి. ఆట సాగుతున్నకొద్దీ వాటి స్వభావాలు మారుతుండొచ్చు' అని కేశవ్ మహరాజ్ అన్నాడు. 'వెస్టిండీస్ సిరీస్‌లో కూడా మంచి పిచ్‌ల మీదే మ్యాచ్‌లు జరిగాయి. ఆట నాలుగు నుంచి అయిదు రోజుల వరకు సాగింది. అలాగే టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. వారు క్రికెట్‌లో ఎంతో దూరం ప్రయాణించారు. వెస్టిండీస్ సిరీస్‌ను చూసి.. ఇప్పుడు కూడా మంచి పిచ్‌లే ఉంటాయనుకుంటున్నా' అని అతడు ఆశాభావం వ్యక్తంచేశాడు. 'అలాగే మేం పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్ట్ స్ఫూర్తితో భారత్‌లో అడుగుపెట్టాం. టాస్‌తో సంబంధం లేకుండా మేం విజయం కోసం పోరాడాం. గత డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఎలాంటి పోరాటపటిమ కనబరిచామో.. ఇప్పుడు కూడా అదే తోవలో ముందుకుసాగుతున్నాం' అని కేశవ్ మహరాజ్ పేర్కొన్నాడు.

# టెస్ట్ ఫార్మాట్ అంటేనూ ఇష్టం

**- మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్**

**చెన్నై,నవంబర్13:** తొలిసారిగా.. మహిళల వన్డే ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ఇటీవలే సొంతం చేసుకున్నది. విశ్వవిజేతగా నిలిచిన భారత జట్టుకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహించింది. ఈ నేపథ్యంలో హర్మన్‌ప్రీత్ కౌర్‌ను చెన్నైలోని ఓ స్కూలు యాజమాన్యం సత్కరించింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఆమెతో కాసేపు ముచ్చటించారు. ఈ క్రమంలో వారు ఆమెను 'విరాట్ కోహ్లీ .. ఎంఎస్ ధోని .. వీరిలో మీ ఫేవరెట్ ఎవరు' అని ప్రశ్నించారు. దానికి ఆమె 'ఎంఎస్ ధోని నా ఫేవరెట్ క్రికెటర్' అని బదులిచ్చింది. అలాగే తనకు టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ స్ఫూర్తిదాయకమని వెల్లడించింది. 'ఏ ఫార్మాట్ క్రికెట్ అంటే ఇష్టం' అని విద్యార్థులు మరో ప్రశ్న సంధించారు. 'నాకు టెస్ట్ ఫార్మాట్ అంటే ఇష్టం' అని హర్మన్ సమాధానమిచ్చింది. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జీవితంలో ఎదగడానికి, బాలికలు కష్టపడాలని సూచించింది. ఉమెన్స్ క్రికెట్ పురోగతిపై ఆమె ఆనందం వ్యక్తంచేశారు. 'ప్రస్తుతం ప్రజలు క్రికెట్ గురించే మాట్లాడుతున్నారు. వారు మహిళల క్రికెట్, పురుషుల క్రికెట్ అంటూ.. లింగభేదం చూపించడం లేదు. ఇది ఎంతో




ఆనందదాయకమైన పరిణామం. అలాగే క్రికెట్ చూస్తున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది. స్టేడియాలు కూడా జనాలతో నిండిపోతున్నాయి. ఇది గర్వించదగ్గ విషయం' అని హర్మన్ ప్రీత్‌కౌర్ ఆనందం వ్యక్తంచేశారు.

### విద్యా వ్యవస్థ చచ్చిపోయింది..

# విద్యార్థులారా మేల్కొనండి

## : ఏఐపై ఆర్జీవీ సంచలన ట్వీట్



వివాదాలకు, సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో స్పందించారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం నేపథ్యంలో ప్రస్తుత విద్యా వ్యవస్థ పూర్తిగా "చనిపోయింది" అంటూ ఆయన చేసిన ఓ ట్వీట్ సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. "విద్యార్థులారా మేల్కొండి.. ఏఐ విప్లవం ముందు విద్య చచ్చిపోయింది" అని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.ప్రస్తుత విద్యా విధానం పూర్తిగా కాలం చెల్లినదని, దానిపై పునరాలోచించాల్సిన సమయం ఆసన్నమైందని వర్మ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కేవలం జ్ఞాపకశక్తిపై ఆధారపడిన చదువులకు ఇక విలువ ఉండదని స్పష్టం చేశారు. "ఒకే ఒక్క క్లిక్‌తో లక్షల కేసులను విశ్లేషించి ఏఐ చికిత్స సూచించగలిగినప్పుడు, విద్యార్థులు పదేళ్ల పాటు విషయాలను గుర్తుపెట్టుకోవడానికి ఎందుకు సమయం వృథా చేయాలి?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. భవిష్యత్ తరాల విద్య పుస్తకాల్లోని సమాచారాన్ని బట్టీ పట్టడం కాదని, ఏఐ పరికరాలను సృజనాత్మకంగా ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడంలోనే ఉందని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. విశ్వవిద్యాలయాలు, విద్యా బోర్డులు మారే వరకు ఏఐ వేచి చూడదని, మార్పును అందిపుచ్చుకోలేని వ్యవస్థలను అది చెరిపేస్తుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు సైతం తమ బోధన పద్ధతులను మార్చుకుని, పరీక్షల్లో ఏఐని ఒక సహాయక సాధనంగా అనుమతించాలని సూచించడం గమనార్హం."ఏఐ మిమ్మల్ని చంపదు, కేవలం పట్టించుకోదు" అని వ్యాఖ్యానించిన వర్మ, "ఏఐని వాడలేని వారు భవిష్యత్తులో ఏఐ చేతనే వాడబడతారు" అంటూ తీవ్రమైన హెచ్చరిక చేశారు. ప్రస్తుతం ఆర్జీవీ చేసిన ఈ వ్యాఖ్యలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య విస్తృత చర్చకు దారి తీశాయి. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యా వ్యవస్థలో ఎలాంటి మార్పులు రావాలనే దానిపై కొత్త ఆలోచనలకు ఈ ట్వీట్ తెరలేపింది.

# పెళ్లికి ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి

## : కాజోల్ సంచలన వ్యాఖ్యలు



సీనియర్ బాలీవుడ్ నటి కాజోల్ వివాహ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. పెళ్లికి కూడా ఓ 'ఎక్స్‌పైరీ డేట్' (గడువు తేదీ), 'రెన్యువల్ ఆప్షన్' (పునరుద్ధరణ అవకాశం) ఉండాలని ఆమె పేర్కొనడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా 26 ఏళ్లుగా వైవాహిక బంధంలో కొనసాగుతున్న ఆమె ఇలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం హాట్ టాపిక్‌గా మారింది.వివరాల్లోకి వెళితే.. ట్వింకిల్ ఖన్నా, కాజోల్ కలిసి నిర్వహిస్తున్న 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' అనే సెలబ్రిటీ టాక్ షో తాజా ఎపిసోడ్‌కు నటులు విక్కీ కౌశల్, కృతి సనన్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్వింకిల్ ఖన్నా "వివాహానికి గడువు తేదీ, రెన్యువల్ ఆప్షన్ ఉండాలా?" అని ప్రశ్నించారు. దీనికి విక్కీ, కృతి, ట్వింకిల్ 'వద్దు' అని చెబుతూ రెడ్ జోన్‌లో నిలబడగా, కాజోల్ మాత్రం 'అవును' అంటూ గ్రీన్ జోన్‌లోకి వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు.వెంటనే ట్వింకిల్ ఖన్నా సరదాగా "అది పెళ్లి.. వాషింగ్ మెషీన్ కాదు కదా!" అని చమత్కరించారు. దీనికి కాజోల్ బదులిస్తూ, "నేను నిజంగానే అలా అనుకుంటున్నాను. మనం సరైన సమయంలో సరైన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని ఎవరు హామీ ఇస్తారు? గడువు ఉంటే ఎక్కువ కాలం బాధపడాల్సిన అవసరం ఉండదు. అలాగే, రెన్యువల్ ఆప్షన్ ఉంటే ఆ బంధానికి కొత్త అర్థం వస్తుంది" అని తన అభిప్రాయాన్ని స్పష్టంగా వివరించారు.అదే షోలో "డబ్బుతో ఆనందాన్ని కొనుగోలు చేయవచ్చా?" అనే మరో ప్రశ్న రాగా... కాజోల్ 'లేదు' అని సమాధానమిచ్చారు. "డబ్బు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు నిజమైన సంతోషాన్ని అర్థం చేసుకునే అవకాశం కూడా కోల్పోతాం" అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమం చివర్లో ట్వింకిల్ సరదాగా "బెస్ట్ ఫ్రెండ్స్ ఒకరి మాజీలతో డేటింగ్ చేయకూడదు" అని కాజోల్‌ను ఆటపట్టించగా, ఆమె నవ్వుతూ "నోరు మూయ్!" అంటూ స్నేహపూర్వకంగా హెచ్చరించారు. వీరి మధ్య జరిగిన ఈ సంభాషణ నెట్టింట వైరల్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోకు సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, ఆమిర్ ఖాన్, అలియా భట్ వంటి ప్రముఖులు రాబోయే ఎపిసోడ్‌లలో పాల్గొననున్నారు.

# పాసులు ఉన్నవారే రండి..

## 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌కు వారికి నో ఎంట్రీ: రాజమౌళి

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌పై కీలక ప్రకటన చేశారు. ఇది అందరికీ ప్రవేశం ఉండే ఓపెన్ ఈవెంట్ కాదని, కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ఈవెంట్ భద్రతా ఏర్పాట్లు, నిబంధనలపై గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.

ఈవెంట్ విజయవంతం కావాలంటే అభిమానుల సహకారం ఎంతో అవసరమని రాజమౌళి పేర్కొన్నారు. "ఈవెంట్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చాలా కఠినమైన సూచనలు జారీ చేశారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇది ఓపెన్ ఈవెంట్ కాదు. కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే లోపలికి రావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

కొందరు ఆన్‌లైన్‌లో పాసులు విక్రయిస్తున్నారని, ఇది ఓపెన్ ఈవెంట్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని అస్సలు



నమ్మవద్దని రాజమౌళి తెలిపారు.

ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయన వివరించారు. "మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. వాటిని స్కాన్ చేస్తే, వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి" అని తెలిపారు. దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు, వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని, కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎల్లుండి జరగనున్న ఈ 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. దాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.

# 'సంతాన ప్రాప్తిరస్తు'

## హిట్ ఖాయం అంటున్న మేకర్స్





ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో చిన్న సినిమాల హవా నడుస్తోంది. 'కోర్ట్', 'లిటిల్ హార్ట్స్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. గత వారం విడుదలైన 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' కూడా సానుకూల స్పందన తెచ్చుకుంది. ఇదే కోవలో, ఈ వారం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'సంతాన ప్రాప్తిరస్తు' కూడా ఆ జాబితాలో చేరేలా కనిపిస్తోంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ ఆడియన్స్ లో మంచి హైప్ తెచ్చుకుంది. మేల్ ఫెర్టిలిటీ పాయింట్ తో రూపుదిద్దుకున్న ఈ చిత్రం తప్పకుండా ప్రజాదరణ పొందుతుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

విక్రాంత్, చాందినీ చౌదరి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రంలో ఓ ఆసక్తికరమైన కథాంశాన్ని ఎంచుకున్నారు. పిల్లలు కలగడం కోసం ప్రయత్నిస్తున్న ఓ జంట, భర్తకు స్పెర్మ్ కౌంట్ తక్కువగా ఉండటంతో ఎదుర్కొనే సమస్యల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ వినోదాత్మకంగా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విభిన్నమైన పాయింట్‌తో రాబోతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌పై మంచి అంచనాలే ఉన్నాయి.

సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మధుర శ్రీధర్ రెడ్డి నిర్మించారు. వెన్నెల కిశోర్, తరుణ్ భాస్కర్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ శుక్రవారం (నవంబర్ 14) థియేటర్లలో విడుదల కానుంది.

# దర్శకత్వం చేస్తానంటున్న రానా



నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.

# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

దకేరళ స్టోరీపై
ఆదాశర్మ తాజా
కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి.



# ఫైట్స్ చేస్తున్న మన శంకర వర ప్రసాద్‌గారు



చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట.